# అడల్ట్స్ ఓన్లీ కథ

పి. సుభాషిణి

## ప్రకృతి ఒడిలో_ చినుకుల సవ్వడిలో...

మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం పడుతోంది. సిటీలో రోడ్లన్నీ నీళ్లతో నిండిపోయాయి. రోడ్ల మీద జనం కదలిక కనుమరుగైంది. వాహనాల రద్దీ కూడా చాలా వరకూ తగ్గిపోయింది.


కానీ ఎంతగా వర్షం పడుతున్నా పనులన్నింటినీ పక్కన పెట్టలేని నగర జీవితం. వానొచ్చినా వరదొచ్చినా ఉద్యోగులు ఆఫీసులకెళ్లి తీరాలి. అక్కడికెళ్లి చేసే పని ఏమీ లేకపోయినా కనీసం హాజరుపట్టీలో సంతకం చేయాలి. లేకపోతే లీవ్ కట్ అవుతుంది.

'లీవ్ కట్ అయితే అయింది ఆఫీసుకి డుమ్మా కొట్టాల'నే అనుకున్నాడు గిరిధర్. ఆ మాటే పావనితో అంటే, ఆమె అతడి రెండు బుగ్గలు రెండు చేతులతో పట్టుకుని ముఖాన్ని అటునిటు తిప్పేస్తూ అంది- ''అబ్బాయిగారు ఈ రాత్రి స్పెషలేంటో మర్చిపోయినట్టున్నారు... పగలంతా ఇంట్లో కూర్చుంటే రాత్రికి మొనాటనీ ఫీలయ్యే అవకాశముంది. అదే ఆఫీసుకెళితే, ఎప్పుడెప్పుడు సాయంత్రమవుతుందా ఇంటికెళ్లి త్వరగా స్నానం ముగించి, హడావుడిగా భోజనాలు చేసేసి, ఆపైన... అనుకుంటూ ఆతృతపడడంలో థ్రిల్ వుంది''

అతడు ఆమె నడుం చుట్టూ చేతులేసి దగ్గరగా లాక్కున్నాడు. ''యూ ఆర్ రైట్ శ్రీమతీ! ఆరాటపడ్డాక ఏకం కావడంలో వున్న థ్రిల్, ఎదురెదురుగా కూర్చుని ఎదురుచూపులు లేకుండా గడిపేయడంలో లేదు. ఏదేమైనా ఈ రాత్రి స్పెషల్ గురించి ఇంతగా ఆలోచిస్తున్నందుకు చాలా థాంక్స్'' అంటూనే చప్పున తన పెదవులను ఆమె పెదాలకు తాకించాడు.

ఒకరి పెదవిలోని తీపి మరొకరు జుర్రుకుంటూ లోకాన్ని మరచిపోతున్న తరుణంలో అప్పుడే ఈ లోకంలోకి వచ్చిపడ్డట్టు, ఆమె చప్పున అతడిని దూరంగా నెట్టేసింది.

''ఇదిగిదిగో! మీరు ఇక్కడే వుంటే ఇలాంటి చిరుతిండి తిని రాత్రికి అసలు ఆకలిగా లేదంటూ అటు తిరిగి పడుకోవచ్చు. అందుకే చెప్పాను... ఆఫీసుకి వెళ్లమని''



''ఒక వేళ చిరు తిండి తిన్నా విందు భోజనం అనేసరికి వెరైటీలుంటాయి కాబట్టి సుష్టుగానే భోంచేస్తారెవరయినా. కనుక 'ఇది' తింటే 'అది' వెగటు అనిపిస్తుందని కాదుగానీ ఆరాటపడ్డాక ఏకం కావడంలో ఆనందం వుంది కాబట్టే ఆఫీసుకెళ్లిపోతున్నా''

★ ★ ★

ఆఫీసు నుంచి బయటకొచ్చాక, పడుతున్న తుంపర్ల వర్షం చూస్తుంటే ఉదయం జరిగిందంతా గుర్తుకొచ్చింది గిరిధర్‌కి. అప్రయత్నం

గానే అతడి పెదాల మీద చిరునవ్వు కదలాడింది.

''ఎందుకు నవ్వుతున్నారు?'' పక్కనే వచ్చి నిలబడిన అతడి కొలీగ్ మోహనరావు అడిగాడు.

ఆ ప్రశ్నకు గిరిధర్ తడబడ్డాడు. ''ఏదో జోక్ గుర్తుకొచ్చింది'' చెప్పాడు.

''ఏంటా జోక్?''

'ఇతడో జిడ్డుగాడు అని తెలిసే ఇరుక్కుపోయాను' మనసులో తనను తానే తిట్టుకుంటూ చెప్పాడు. ''రేపు చెపుతాలే, వస్తాను'' అని ముందుకు నడిచాడు.

వర్షంలో తడుస్తూ పార్కింగ్ ప్లేస్ వైపు వెళుతున్న గిరిధర్‌ని చూసి వెనుక నుంచి అరిచాడు మోహనరావు ''రెయిన్ కోట్ తెచ్చుకోలేదా?''

''స్కూటర్ డిక్కీలో వుంది''

గిరిధర్ పార్కింగ్ ప్లేస్‌కి చేరుకుని స్కూటర్ డిక్కీ తెరవబోయాడు. అంతలోనే అనిపించింది- రెయిన్ కోటు వేసుకుని తడవకుండా ఇంటికెళితే మజా ఏముంటుందని? వర్షంలో తడుస్తూ ఇంటికెళితే పావని నడుం వంపులో తల పెట్టుకుని ఆ వెచ్చదనాన్ని హాయిగా అనుభవిస్తుంటే...

రెయిన్ కోట్ తీసుకోకుండానే అతడు స్కూటర్ స్టార్ట్ చేసాడు.

చిరుజల్లుల్లో తడుస్తూ ఇంటికి చేరుకున్నాడు. కాలింగ్ బెల్ నొక్కి తలుపు దగ్గరే నిలబడ్డాడు. ఆ క్షణం మనసులో ఏవేవో మధురభావాలు... ఎందుకో తెలియదు... గుండె వేగం పెరిగింది.

అప్పుడే తలుపు తెరుచుకుంది.

అతడికి ''హా...య్..'' అన్న మాట గొంతులోనే వుండిపోయింది.

''హాయ్ బాబాయ్''

గిరిధర్ షాక్ నుంచి ఇంకా తేరుకోలేదు. ఇంట్లోంచి కజిన్ ప్రసాద్ తలుపు దగ్గరకొచ్చి అతడిని చూసి ''అదేంట్రా వర్షంలో తడుస్తూ వచ్చావు?'' అన్నాడు.

''మీరెప్పుడొచ్చారు?'' లోపలికి అడుగేస్తూ ప్రశ్నించాడు అతడు.

''నువ్వటు ఆఫీసుకెళ్లగానే మేమిలా దిగాం. హైదరాబాదులో వర్షాలు పడుతున్నాయని విన్నాంగానీ..మరీ ఇంతలా ఎడతెరిపి లేని వర్షం పడుతుందనుకోలేదు. వెళ్లేసరికి తగ్గిపోతుందిలే అనుకుని సిటీ టూర్ ప్లాన్ చేసుకుని వచ్చాం''

అప్పుడే గిరిధర్ హాలులో నిలబడి చుట్టూ పరికించి చూసాడు. హాల్లోనే అందరూ కనిపించేసారు. ప్రసాద్, వదిన వరలక్ష్మి, ఆమె అమ్మానాన్నలు, వాళ్ల కొడుకు, కోడలు, ప్రసాద్ పిల్లలిద్దరూ... తన ఇల్లు పెళ్లివారిల్లులా నిండుగా కనిపించింది.

అతడు అందరినీ పలకరించాక పావని కోసం చుట్టూ చూసాడు. వంటగది తలుపు దగ్గర నిలబడి ఆమె తనకోసే అభావంగా చూస్తోంది.

అప్పటివరకూ వున్న ఉత్సాహం మీద ఒక్కసారిగా నీళ్లు చల్లినట్టనిపించింది అతడికి.

పరధ్యానంగానే సోఫాలో కూలబడ్డాడు గిరిధర్.

అదే క్షణం అతడికి డాక్టర్ చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి. ''ఈ నెల పవర్‌ఫుల్ ఇంజక్షన్స్ వాడాను. ఈ టాబ్లెట్స్ వాడుతూ మెన్సెస్ అయ్యాక పన్నెండో రోజు నుంచి పదహారో రోజు వరకూ ప్రతిరోజు తప్పకుండా మీరిద్దరూ కలవాలి...''

ఆరేళ్లుగా పిల్లలులేని తమకు ఎందరో డాక్టర్లను మార్చాక, ఇప్పటి డాక్టరు మీద నమ్మకం కలిగింది. త్వరలోనే ఫలితం వచ్చి, తమ ఇంట ఓ పసికందు ఏడుపు వినిపిస్తుందన్న కలలు మొదలయ్యాయి. ఈ సమయంలో ట్రీట్‌మెంట్ ఒక్క నెలయినా వాయిదా వేయడం తమకిష్టం లేదు. ఒక్క నెలలోనే ఫలితం తారుమారు అవుతుందన్న ఆలోచన కాదుగానీ, ఏదయినా జరగకూడనిది జరిగితే ఈ అసంతృప్తి జీవితాంతం వెంటాడుతూనే వుంటుంది.

అప్పుడే పక్కనే వచ్చి కూర్చున్న ప్రసాద్‌ని అతడు అడిగాడు- ''మీరు రావడం చాలా సంతోషంగా వుందన్నయ్యా! అన్నట్టు మొత్తం ఎన్ని రోజుల టూర్?''

''వారం రోజులు''

''తడిబట్టలతో సోఫాలో కూర్చున్నావేంటి? లేచెళ్లి బట్టలు మార్చుకో'' అంటున్న వదిన వరలక్ష్మి మాటలు అతడికి వినిపించలేదు.

అతడు దిగాలుగా పావనికేసే చూస్తుండిపోయాడు.

★ ★ ★

రాత్రి పదయింది. భోజనాలయ్యాయి. ప్రసాద్ గిరిధర్‌తో అన్నాడు- ''మేమంతా

## అప్పుడే ఏంతొందర?

**ఇటీవలే బిగ్ బ్రదర్ టీవీ షో విజేతగా నిలిచి ఇంటర్నేషనల్ గుర్తింపు పొందిన పొడుగుకాళ్ల సుందరి శిల్పాశెట్టి బ్రిటన్‌లో త్వరలోనే ఇండియన్ రెస్టారెంట్లను ప్రారంభించాలని సన్నాహాలు చేస్తోందిట. శిల్పకి ఇప్పుడు 31 ఏళ్ల వయసు. మరి ఇంకా పెళ్లి తొందరపడడం లేదేంటి? అంటే... ఇంట్లో కూడా పెళ్లి గురించిన చర్చలు వస్తుంటాయి అప్పుడప్పుడు. కానీ పెళ్లి గురించి ఆలోచించడానికే నాకు టైము చాలడం లేదు. ఎన్నో యాక్టివిటీస్‌తో నిత్యం బిజీగా ఉంటున్నాను. అన్ని విధాలా తగిన వరుడు, ముఖ్యంగా 'మంచి నాన్న' అనిపించుకోదగిన వాడు తారసపడినప్పుడు చేసుకుంటాను. మంచి నాన్న ఎందుకంటున్నానంటే నాకు తగిన భర్తగానే కాదు, మా పిల్లలకు తగిన మంచి తండ్రిగా ఆయన పేరు తెచ్చుకోవాలి- అంటుంది శిల్ప.**



హాలులో పడుకుంటాం. మీరు బెడ్ రూంలో పడుకోండి''

గిరిధర్‌కి అలాగే చేయాలని వుంది. కానీ ఎంతయినా వాళ్లు దగ్గరి బంధువులు. అందులోను అతడు వరసకు అన్నయ్య అవుతాడు. పెద్దల్ని గౌరవించాలి. అందుకే అన్నాడు ''లేదులే అన్నయ్యా! మీరంతా బెడ్ రూంలో సర్దుకోండి. నేనూ పావని హాలులో పడుకుంటాం''

ఇష్టమో, అయిష్టమో తెలియదు కానీ ప్రసాద్ తలూపాడు. ఓ చాప తీసుకుని బెడ్‌రూంలోకి వెళ్లారు వారంతా. ఎవరు బెడ్‌మీద పడుకుంటారో, ఎవరు చాపను ఆశ్రయిస్తారో ఇక వాళ్ల ఇష్టం.

హాలులో వాళ్లిద్దరే మిగిలారు.

పావని అతడి దగ్గరగా వచ్చి అడిగింది- ''మనిద్దరికీ చాప ఎక్కడేయమంటారు?''

''ఫ్యాన్ కింద''

''వర్షంలో కూడా ఫ్యాన్ అవసరమా?''

''ఇప్పుడు ఏది అవసరమో ఏది అనవసరమో అర్థం కాని అయోమయంలో వున్నాను''

అతడి మనసులోని బాధ అర్థమయినట్టుగా ఆమె మారు మాట్లాడకుండా వెళ్లి చాప తెచ్చి, ఫ్యాన్ కింద పరిచింది. దిండును చాప మీద వేసింది ''పడుకోండి''


గిరిధర్ చాప మీద నడుం వాల్చాడు. కానీ నిద్రపట్టలేదు. 'ఒక్క రోజు కాదు, వారం రోజులు... తామిద్దరూ తప్పక కలవవలసిన ఆ ఏడు రోజులు... ' అతడికి పిచ్చిపట్టినట్టయింది.

అతడి పక్కనే పడుకున్న పావని భర్త ముఖంలోని భావాలు గమనిస్తోంది. 'నిజమే! ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఎవరికైనా బాధ సహజమే. సిటీలో వుంటూ బంధువుల తాకిడి అధికంగా వుండే కొందరికి ఈ బాధ అనుభవైకవేద్యమే' మనసులోనే అనుకుందామె.

సరిగ్గా అప్పుడే గిరిధర్ చప్పున లేచి కూర్చున్నాడు. బెడ్‌లైట్ కాంతిలోనే భర్త ముఖంలో కదలాడిన వెలుగును చూసింది పావని. ఆమె కూడా లేవబోతుంటే తన వైపు చూసాడు అతడు. ''పావనీ! పదా'' అన్నాడు.

ఆమె విస్మయంగా అడిగింది ''ఎక్కడికి?''

''చెప్తాను చాప చేతపట్టుకో'' అన్నాడు అతడు చేతిలోకి దిండు తీసుకుంటూ.




పావని కన్‌ఫ్యూజింగ్‌గానే చాప చేతపట్టుకుంది. అతడు ఆమె చెయ్యి పట్టుకుని తలుపు వైపు నడిపించాడు.

తలుపు తెరచుకుని ఇద్దరూ ఇంట్లోంచి బయటకు రాగానే సన్నటి జల్లు ముఖాన్ని తాకింది. ఆమె తనువు సన్నగా వణికింది.

గిరిధర్ అదేమీ పట్టించుకోకుండా తలుపునకు బయట గడియ వేస్తున్నాడు.

''ఏమండీ! లోపల వాళ్లు...''

ఆమె మాటలు పూర్తి కాకముందే అతడు అడ్డుకున్నాడు- ''వాళ్లు హాల్లోకి రావడమే అనుమానం. ఇక వీధి తలుపు తీయవలసిన అవసరం అసలుండదు. ఆ విషయంలో నిశ్చింతగా వుండు''

పావని మరేం మాట్లాడలేదు. అతడు ఆమె చేయి పట్టుకుని మెట్లెక్కించి డాబా మీదకు తీసుకెళ్లాడు. ఆమె చేతిలోని చాపను అందుకుని, తడినేల మీద పరిచాడు. దిండును చాపమీదకు విసిరాడు.

అతడేం చేయబోతున్నాడో ఆమెకు అర్థమైంది. ''ఏమండీ! పైనుంచి వర్షం పడుతోంది. నేల తడితడిగా వుంది. ఇక్కడ...?''

ఆమె మరేం మాట్లాడుకుండా పెదవులను తన పెదవులతో కప్పేసాడు. పెదవులను పెదవులు తాకడంతో ఆమె శరీరం చిన్న జర్క్‌తో కదిలిపోయింది. మరేమీ తోచనంతగా మెదడు బ్లాంక్ అయిపోయింది.

గిరిధర్ ఆమె జుట్టులోనికి చేతులు జొనిపి తలను మరింతా దగ్గరకు లాక్కోసాగాడు. అప్పుడే ఆమె చేతులు ఆసరా కోసమన్నట్టు అతడి నడుమును పట్టేసాయి. ఆసరా కోసమే అయితే అంటిపెట్టుకుని వుండాలి. మరింతగా హత్తుకుపోవాలని ఆరాటమెందుకు?

ఆమె ఆవేశపడిపోతూ తనలో కలిసిపోయే ప్రయత్నం చేస్తుంటే అతడు మాత్రం తన పనిని తాను ఏకాగ్రతగా చేసుకుపోతున్నాడు. అతడు తన ప్రయ

## బిపాషా ఆనందం

దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత బిపాషా బసు తన బాయ్‌ఫ్రెండ్ జాన్ అబ్రహాంతో కలిసి జంటగా తెరపై నటించబోతోంది. 'గోల్' అనే ఈ సినిమాలో మరో స్పెషాలిటీ ఏంటంటే- బిపాషా ఓ పాకిస్తానీ ముస్లిం అమ్మాయిగా నటిస్తోందిట. గతంలో ముస్లిం అమ్మాయి పాత్రలు ధరించినా ప్రత్యేకించి పాకిస్తానీ అమ్మాయిగా నటించడం అంటే కాస్త జాగ్రత్తగానే వుండాల్సి వుంటుంది కదా అంటుంది బిపాషా. ఏదేమైనా ఈ సినిమా తన కెరీర్‌ని మలుపు తిప్పుతుందని భావిస్తోంది బిపాషా.



త్నంలో విజయం సాధించాడు.

అంతటి ఆనందాన్ని భరించలేనట్టు ఆమె మెలికలు తిరిగిపోసాగింది. మెలికలు తిరిగే పామును చేత్తో ఎంతసేపని పట్టుకోగలం? రగులుకున్న వేడిలో బుసలుకొట్టే నాగినిలా మెలికలు తిరిగిపోతున్న ఆ తనువును బాహువులతో బంధించాలి. అతడు ఆ పనే చేసాడు.

మెలికలు తిరిగే తనువు బాహుబంధనంలో ఎంతసేపని వుంటుంది? ఆమె నేలకు జారింది. ఆ క్షణం నేలమీద నీళ్లున్నాయని, పై నుంచి వర్షం పడుతోందని... ఆ ధ్యాసే ఆమెకు లేదు. ఇక అతడికి మాత్రం ఏముంటుంది?

సహజంగా వెన్నెలకు కలిగే భాగ్యం, ఈ క్షణం నాకూ కలిగిందనుకుంటూ, వర్షం జరుగుతున్న తంతుని కళ్లు విప్పార్చి మరీ చూడసాగింది.

అతడు అలసటగా పక్కకు వాలాడు. చిత్రంగా అదే క్షణం వర్షం వెలిసింది.

ఎగశ్వాసతో కొద్ది క్షణాలు వుండిపోయాక, పావని బట్టలు సర్దుకోకుండానే పక్కకు తిరిగింది. అతడి నడుము మీద ఓ కాలు, ఛాతీ మీద చెయ్యేసి, బుగ్గల మీద సుతారంగా ముద్దు పెట్టింది. ''వాహ్! ఎంత గొప్ప అనుభవం?'' అంది తన్మయత్వంగా.

అతడు మరో లోకంలో వున్నట్టు, ఆకాశంలోని చీకటిని పరిశీలిస్తూ పలికాడు- ''ఈరోజు ఎట్టి పరిస్థితిలో మనిద్దరం కలవాలన్న ఆరాటంతో డాబా మీదకు తీసుకొచ్చాను నిన్ను. కానీ ఇక్కడికొచ్చాక, ఈ అనుభవంలోని ఆనందాన్ని అనుభవించాక మన చుట్టూ వున్న జనం ఎన్ని రకాల ఆనందాలు మిస్సవుతున్నారో నాకర్థమయింది. ఇప్పటికీ పల్లెటూరి జనం ఎండకు ఎండుతారు, వానకు తడుస్తారు. ఆరుబయట ఆనందంగా నిద్రిస్తారు. కానీ సిటీ వాతావరణంలోని ప్రకృతి సిద్ధమైనవి అతడికి దూరమవుతున్నాయి. ఈరోజు మనం ప్రకృతి ఒడిలో పరవశించాం. ప్రకృతి కూడా మనల్ని పరవశింపచేస్తుంది. నెల గడిచేసరికి ఏదో రోజు నువ్వు శుభవార్త చెప్పి తీరతావు. ఇది సత్యం. ప్రకృతే ఇందుకు సాక్ష్యం..''

యాధృచ్ఛికమో అతడి మాటలలోని నిజమో తెలియదు. నెల తర్వాత ఓ రోజు పావని అతడి చెవిలో మెల్లగా గొణిగింది.

అంతే గిరిధర్ ఆనందానికి అవధులు లేవు. ఆమె నడుము చుట్టూ చేతులేసి పైకి లేపి, గిరగిరా తిప్పేయసాగాడు.

''ఏమండీ! ఏమండీ.. దించేయండి ప్లీజ్! నేనిప్పుడు వట్టి మనిషిని కూడా కాను''

ఆ మాటతో ఆమెను అతడు కిందికి దించేసి ముఖమంతా ముద్దులతో తడిపేయసాగాడు.

★ ★ ★

తొమ్మిది నెలల తర్వాత ఆ ఇంట పసిపాప ఏడుపు వినిపించింది. పసికందును చేతిలోకి తీసుకున్న గిరిధర్, బెడ్‌మీద పడుకుని వున్న పావనిని అడిగాడు-

''పాపకు ఏం పేరు పెడదాం?''

''మీరే చెప్పండి''

''నీకు నచ్చుతుందా అని ఆలోచిస్తున్నాను''

''ముందు చెప్పండి''

అతడు చెప్పాడు ''ప్రకృతి''

పావని దిండు కింద దాచి వుంచిన డైరీ తీసింది.

అతడు అయోమయంగా ఆమెకేసి, డైరీ కేసి మార్చిమార్చి చూస్తుంటే, అందులో ఓ పేజీ తీసి ముందుంచింది.

## అశిమాకి మంచి చాన్స్!

**'కౌన్ బనేగా కరోడ్‌పతి' ఆగిపోవడంతో ఆ కార్యక్రమానికి ఆల్టర్నేటివ్‌గా మరో దాన్ని తయారు చేస్తున్నారు ఆ చానల్ వారు. ఈ ప్రోగ్రాంకి 'మేరీ ఆవాజ్‌కో మిల్‌గయీ రోష్నీ' అని పేరు పెడుతున్నారట. మ్యూజికల్‌గా సాగే ఈ కార్యక్రమాన్ని యువ సినీతార అశిమా భల్లా నిర్వహిస్తుంది. తెలుగులో 'డాడీ', 'చెప్పవే చిరుగాలి' లాంటి సినిమాల్లో నాయికగా నటించి, కొన్ని హిందీ చిత్రాల్లోనూ హీరోయిన్‌గా కనిపించిన అశిమా భల్లాకి టీవీ ప్రోగ్రాం హోస్ట్‌గా ఎలాంటి గుర్తింపు వస్తుందో చూద్దాం!**



గిరిధర్ ఆ పేజీలోకి చూసాడు. అందులో పెద్ద అక్షరాలతో కనిపించిందా పేరు

'ప్రకృతి'

★ ★ ★

రెండేళ్లు గడిచాయి.

గిరిధర్ ఆ సాయంత్రం ఆఫీసు నుంచి వర్షంలో తడుస్తూ వచ్చేసరికి, పావని వాకిట్లోనే నిలబడి వుంది.

అతడు అడిగాడు- ''ఇక్కడ నిలబడ్డావేంటి?''

''మన పాపకు రెండేళ్లు వచ్చాయి''

''అవును''

''నాకిప్పుడు మరో బాబు కావాలనిపిస్తోంది''

''దాన్దేముంది! ఎలాగూ వర్షం వస్తోంది. రాత్రికి మనం డాబా మీదకు వెళ్దాం. సరేనా?''

జరగబోయేది తలచుకోగానే పావని మది పులకరించింది.

☆